


చీరాల రూరల్: ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీకి మాత్రమే విక్రయించాలని బాపట్ల వ్యవసాయ సహాయ సంచాలకురాలు ఎ.లక్ష్మి పేర్కొన్నారు. శనివారం చీరాల మండలంలోని పలు దుకాణాల్లో ఆమె తనిఖీలు నిర్వహించారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్: కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 1902 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాలువకు 990 క్యూసెక్కులు విడుదలయ్యాయి.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా శనివారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు

కారంచేడు: హత్యాయత్నం కేసులో నిందితుడికి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. 2018 మే 8వ తేదీన జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న మహబూబ్ సుబానీకి మూడేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.1000 జరిమానా కోర్టు విధించింది. ఎస్‌ఐ ఎం. అనిత తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కె.నరేంద్ర బాబు గ్రామంలోని కాలువ సెంటర్ టీకొట్టు వద్ద ఉన్నప్పుడు అదే గ్రామానికి చెందిన మహబూబ్ సుబానీ మారణాయుధంతో హత్య చేసేందుకు యత్నించాడు. దీంతో తప్పించుకున్న నరేంద్రబాబు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్‌ఐ పున్నారావు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం పర్చూరు కోర్టు జడ్జి ఎం.కుముదిని నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టుకు అన్ని సాక్ష్యాధారాలను సక్రమంగా అందించి నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన ఎస్‌ఐ ఎం.అనిత, కోర్టు కానిస్టేబుల్ కె.ఈశ్వరరావులను ఎస్పీ వకుల్ జిందాల్, చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్, ఇంకొల్లు సీఐ సూర్యనారాయణలు సిబ్బందిని అభినందించారు.

ఉరి వేసుకుని బేల్దారి కూలీ ఆత్మహత్య

అద్దంకి: భార్యభర్తల మనస్పర్థల కారణంగా ఉరేసుకుని బేల్దారి కూలీ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన పట్టణ సమీపంలోని బలరామకృష్ణపురం కాలనీలో శనివారం జరిగింది. ఎస్‌ఐ ఆదిలక్ష్మి తెలిపిన వివరాల మేరకు.. కాలనీలో నివాసం ఉంటున్న తంగిరాల సుబ్బారావు (31)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బేల్దారి పనులు చేసుకుంటూ జీవిస్తుంటాడు. భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో భార్య ఒక బిడ్డను తీసుకుని పుట్టిల్లు రామకూరుకు వెళ్లిపోయింది. భార్య వెళ్లిపోయిందన్న మనస్తాపంతో భర్త సుబ్బారావు ఇంట్లో ఉరేసుకుని మృతిచెందాడు. బంధువులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి ఎస్‌ఐ ఆదిలక్ష్మి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకుంది. మృతుడి తమ్ముడు తంగిరాల మరియదాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గ్రానైట్ లారీ కింద పడి విద్యార్థి మృతి



ఆంజనేయులు మృతదేహం

బల్లికురవ: ట్రాక్టర్‌కు ఆయిల్ తీసుకువచ్చేందుకు మోపెడ్‌పై వెళ్తున్న ఓ ఇంటర్ విద్యార్థిని గ్రానైట్ టిప్పర్ బలితీసుకుంది. ఈ హృదయ విదారక ఘటన శనివారం బల్లికురవ–కొమ్మాలపాడు ఆర్‌అండ్‌బీ రోడ్డులోని బల్లికురవ, చెన్నుపల్లి గ్రామాల మధ్య ఈర్లచెరువు మలుపులో చోటుచేసుకుంది. బల్లికురవ ఎస్‌ఐ వి.వేమన కథనం ప్రకారం.. మండలంలోని కొండాయపాలెం గ్రామానికి చెందిన కుంచపు వెంకట్రావు, అంకమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు గోపి, రెండో కుమారుడు ఆంజనేయులు (18) ఇరువురు మార్టూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతున్నారు. కళాశాలకు వెళ్లే లోపు చిన్నకుమారుడు ఆంజనేయులు బల్లికురవ వెళ్లి ట్రాక్టర్‌కు డీజిల్ కొనుగోలు చేసి తీసుకురమ్మని తండ్రి చెప్పడంతో మోపెడ్‌పై బయలుదేరాడు. ఈక్రమంలో బల్లికురవ నుంచి కొమ్మాలపాడు వైపు గ్రానైట్ శ్లాబులతో వెళ్తున్న ఏపీ 39 యూసీ 4599 నంబరుగల లారీ మలుపులో అతివేగంగా వచ్చి మోపెడ్‌ను ఢీకొట్టింది. లారీ కింద మోపెడ్ ఇరుక్కుని నుజ్జునుజ్జయింది. తీవ్ర గాయాలైన ఆంజనేయులు ఆస్పత్రికి తరలించే లోపే మృతి చెందాడు. చేతికి అందివచ్చిన కుమారుడిని లారీ రూపంలో మృత్యువు కబళించటంతో ఆ కుటుంబంలో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తండ్రి వెంకటరావు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కేసు నమోదుతో భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సంక్షేమం, అభివృద్ధికి అగ్రతాంబూలం

రూ.1,154.47 కోట్ల జిల్లా పరిషత్ బడ్జెట్ ఆమోదం

- పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ బడ్జెట్ రూ.1,093 కోట్లు
- జిల్లా పరిషత్ బడ్జెట్ రూ.61.26 కోట్లు
- కోటప్పకొండ తిరునాళ్లకు రూ.60 లక్షలు కేటాయింపు
- టెన్త్ విద్యార్థులకు రూ.50 లక్షలతో అల్పాహారం
- వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం
- కళాతపస్వి విశ్వనాథ్‌కు నివాళులర్పించిన జెడ్పీ సర్వసభ్య సమావేశం

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ 2023–24 ఆర్థిక సంవత్సరానికి రూ.1,154 కోట్ల 47 లక్షలతో రూపొందించిన అంచనా బడ్జెట్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఆమోదించింది. శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో జెడ్పీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై జరిగిన చర్చలో హెనీ క్రిస్టినా మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లలో అభివృద్ధి కార్యక్రమాల కోసం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి మేరకు జెడ్పీ నిధుల నుంచి రూ.60 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 36,155 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించేందుకు రూ.61 లక్షల జెడ్పీ నిధులతో పంపిణీ చేసిన జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. దీనిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు ఫిబ్రవరి 15 నుంచి సాయంత్రం వేళల్లో అల్పాహారాన్ని అందించేందుకు రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రేవుల లీజు బకాయిలు రూ.62.79 కోట్ల మేరకు పేరుకుపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందన్నారు. జెడ్పీ అతిథిగృహాలకు నిర్ణయించిన అద్దెలు సక్రమంగా వసూలు కావడం లేదన్నారు.



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా వేదికపై శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పల్నాడు జేసీ శ్యాంప్రసాద్



జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు

సమగ్ర గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ గ్రామాల్లో 117 పనులను రూ.6.37 కోట్లతో చేపట్టామని తెలిపారు. జెడ్పీటీసీలు సూచించిన అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమంలో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా, తాగునీటి కొరత ఉన్న గ్రామాల్లో చేపట్టాల్సిన చర్యలపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రతిపాదనలు అందిస్తే పరిశీలించి నిధులు మంజూరు చేస్తామన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అనుమతుల విషయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేస్తున్నామని ప్రకటించారు. జిల్లా పరిషత్‌కు చెందిన ఆస్తుల పరిరక్షణతో పాటు, వాటి లీజుల ద్వారా జెడ్పీకి మరింత ఆదాయం వచ్చేలా జెడ్పీటీసీలు పూర్తి సహకారం అందించాలని కోరారు.

నకిలీ విత్తన విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి

నకిలీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు లేవనెత్తిన అంశంపై శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలను అరికట్టేందుకు సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు విక్రయదారులు, అధిక రేటుకు ఫర్టిలైజర్స్ విక్రయించే వారిపై నిరంతరం దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని కోరారు.

బొల్లాపల్లి దాహార్తిని తీర్చేందుకు రూ.12కోట్లు కేటాయించిన సీఎంకు ధన్యవాదాలు

బొల్లాపల్లి జెడ్పీటీసీ రామావత్ భీమిబాయ్ మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలోని 20 గ్రామాల ప్రజలు తీవ్రమైన తాగునీటి సమస్యతో ఏళ్ల తరబడి పడుతున్న ఇబ్బందులను గత నెల 30న వినుకొండ పర్యటనకు వచ్చిన సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే రూ.12 కోట్లు కేటాయించడంపై సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు.

జెడ్పీ ఆదాయాన్ని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లా పరిషత్‌కు చెందిన పొలాలు, చెరువులు, స్థలాలు, దుకాణాలు, ఇతర ఆస్తులకు సంబంధించిన లీజుల ధరలను పెంచి ఆదాయ మార్గాలను పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కల్తీ విత్తనాలు అరికట్టడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు చానల్ విస్తరణ అనుమతులు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, గుంటూరు చానల్ అభివృద్ధికి సంబంధించి పర్చూరు మండలంలో భూసేకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని కోరారు.

పెండింగ్ బిల్లులు మంజూరుకు చర్యలు

సభలో పలువురు జెడ్పీటీసీలు లేవనెత్తిన అంశాలపై గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని, పనుల వివరాలను అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించారని తెలిపారు. నిధులు త్వరలోనే విడుదల చేస్తారన్నారు. కల్తీ విత్తనాలు, పురుగు మందులు అరికట్టేందుకు వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో తెలిపిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకొని వివరాలను తదుపరి జరిగే సమావేశానికి 15 రోజులు ముందుగానే సభ్యులకు అందించాలన్నారు.

- పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టుకు సంబంధించి సేకరించిన భూములకు నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో నకిలీ విత్తనాల వల్ల మిర్చి పంటను నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పల్నాడు జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు అరికట్టేందుకు వ్యవసాయశాఖ అధ్వర్యంలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.
- ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె ప్రాంతానికి చెందిన కళాతపస్వి, దర్శకుడు కె.విశ్వనాథ్ మృతికి సంతాపం ప్రకటించి సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, జెడ్పీ సీఈవో జె.మోహనరావు, బాపట్ల డీఆర్వో లక్ష్మీశివజ్యోతి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ జెడ్పీ చేపల చెరువుల లీజులు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేబ్రోలు మండలంలోని వేజెండ్ల, చేబ్రోలులోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని జెడ్పీటీసీ బత్తుల అనురాధ సమావేశం దృష్టికి తీసుకురావడంతో తక్షణమే ఆయా పాఠశాలలను పరిశీలించి, తగు చర్యలు చేపట్టాలని డీఈవో పి.శైలజకు సూచించారు. విద్యాశాఖాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నిర్వహణ సక్రమంగా లేని ఏజెన్సీలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

జెడ్పీ బడ్జెట్ స్వరూపం

స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన 2022–23 సవరణ బడ్జెట్ రాబడుల కింద రూ.1098,24,36,000లకు గాను, వ్యయం రూ.1096,97, 36,000 పోనూ మిగులు బడ్జెట్‌గా రూ.1,27,00,000 చూపారు.

2023–24 అంచనా బడ్జెట్‌లో రాబడుల కింద రూ.1154,47,42,000లకు గాను వ్యయం కింద రూ.1152,96, 71,000 పోను మిగులు బడ్జెట్ రూ.1,50,71,000గా చూపించారు. కాగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.1,154–47 కోట్ల భారీ అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌లో జెడ్పీ వార్షిక బడ్జెట్ రూ.61.26 కోట్లు కాగా, మిగిలిన రూ.1093 కోట్లు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే నిధులు, పనులకు సంబంధించినవి ఉన్నాయి. అయితే ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పనులు, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను జెడ్పీ ఆమోదించాల్సిన దృష్ట్యా జెడ్పీ బడ్జెట్‌లో కలిపి సభలో ప్రవేశపెట్టారు.

ఆస్తికోసం దురాగతం

- మానసిక దివ్యాంగురాలైన అక్క ఇల్లు తనకివ్వాలని తల్లి, సోదరీలపై కొడుకు దాడి
- ఇంట్లోకి వెళ్లనీయకుండా రోడ్డుపై నిలబెట్టిన వైనం



చికిత్స పొందుతున్న జయమ్మ, కుమార్తె లలిత కుమారి, రోదిస్తున్న కుమార్తెలు

మార్టూరు: నవమాసాలు మోసి కని పెంచిన 70 ఏళ్ల వృద్ధురాలైన తల్లితో పాటు తోబుట్టువులైన ముగ్గురు సోదరిలను వారిలో ఒకరు మానసిక దివ్యాంగురాలైనా కనికరించక ఆస్తి కోసం భార్యతో కలిసి విచక్షణా రహితంగా దాడి చేసిన ఓ కుమారుడి ఉదంతమిది. బాపట్ల జిల్లా మార్టూరు మండలంలోని ద్రోణాదుల గ్రామంలో జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ద్రోణాదుల గ్రామానికి చెందిన నూతక్కి రాఘవచారికి భార్య జయమ్మ, కుమారుడు వీరనారాయణ, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వీరిలో అందరికంటే పెద్దదైన పార్వతి మానసిక దివ్యాంగురాలు కావడంతో వివాహం జరగనందున తండ్రి ఆమె కోసమని గ్రామ సెంటర్‌లో తనకున్న స్థలంలో నూతనంగా ఇల్లు కట్టించాడు. గత సంవత్సరం నవంబరు 3న రాఘవచారి చనిపోయాడు. అప్పటి నుంచి ఈ కుటుంబానికి ఉమ్మడిగా వస్తున్న రెండున్నర ఎకరాల భూమిని ఒక్కడే అనుభవిస్తున్న కుమారుడు వీరనారాయణ ఆ ఇంటిపై కన్నేశాడు. ఈ క్రమంలో తల్లి జయమ్మ ఆ ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేయగా వీరనారాయణ, అతని భార్య పావనిలు ప్రతిఘటిస్తూ ఇంటి బయట ఎండలో నిలబెట్టారు. ఈ క్రమంలో శనివారం జయమ్మ ఆమె కుమార్తెలు పార్వతి, లలిత కుమారిలతో వీర నారాయణ, అతని భార్య వాగ్వాదం పెట్టుకుని తీవ్రంగా కొట్టారు. తీవ్రగాయాలైన జయమ్మ, లలిత కుమారిలను స్థానికుల సాయంతో మిగిలిన కుటుంబ సభ్యులు మార్టూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఏఎస్‌ఐ మహ్మద్ బాష మాట్లాడుతూ జీజీహెచ్ నుంచి ఫిర్యాదు అందగానే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా జయమ్మ, మానసికంగా దివ్యాంగురాలైన కుమార్తెతో పాటు ఇతర కుమార్తెలపై కొడుకు, కోడలు దాడి చేసిన దృశ్యాలు స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు.

కాలనీల్లో ఉగాది ఉషస్సులు వెల్లివిరియాలి

గృహ నిర్మాణాలు సత్వరం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాలు



రేపల్లె జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

రేపల్లె రూరల్: జగనన్న కాలనీలో ఉగాది పండుగ నాటికి నూరుశాతం గృహనిర్మాణాలు ప్రారంభించేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని 18వవార్డు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీని శనివారం అధికారులతో కలిసి గృహనిర్మాణాలు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి అధికారులతో సమీక్షించారు. జగనన్న కాలనీతోపాటు వీఆర్‌ఓ (విలేజ్ రీ కనస్ట్రక్షన్ ఆర్గనైజేషన్) సంస్థ సహకారంతో ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న 140 గృహ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. జగనన్న కాలనీలలో అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఇనుము వంటి సామగ్రి సరఫరాపై ఆరా తీశారు. లబ్ధిదారులలో అర్హులైన వారిని స్వయం సహాయక సంఘాలలో చేర్పించి రుణ సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు. ఇసుకపల్లిలో 2,643 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా, ఇప్పటివరకు 544 గృహాలు పూర్తయ్యాయని, 918 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలినవారు వెంటనే గృహనిర్మాణాలు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసుకునేలా చైతన్యపరచాలన్నారు. మిగిలిన 170 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి లబ్ధిదారులను మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నిరుపేద ఎస్టీలంతా గృహ నిర్మాణ పనులలో ఉన్నందున ఉపాధికి ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తన సొంత ఖర్చులతో 140 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. జగనన్న కాలనీలో కనపర్తి భాగ్యలక్ష్మి ఇంటి నిర్మాణానికి కలెక్టర్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, ఇన్‌చార్జి తహసీల్దార్ వసంతరావు, వీఆర్‌ఓ సంస్థ ఫాదర్ వేళాంగిణి, గృహ నిర్మాణ శాఖ డీఈ ఏవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే జగనన్న కాలనీలో గృహ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని స్థానికంగా ఏర్పాటు చేసుకుంటే రాత్రికిరాత్రే అవి చోరీకి గురవుతున్నాయని లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా 18వ వార్డు అరుంధతీనగర్ నుంచి కాలనీలోకి వెళ్లే రహదారిని ఆ కాలనీవాసులు ఏదోక సాకుతో అడ్డగిస్తూ రాకపోకలను నిరోధిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని వాపోయారు. స్పందించిన కలెక్టర్ విజయకృష్ణన్ రాత్రిళ్లు పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని, చోరీలకు పాల్పడుతున్న అగంతకులను పట్టుకుని సొమ్మును రికవరీ చేయాలని ఎస్‌ఐ భరత్‌కుమార్‌ను ఆదేశించారు. కాలనీకి వెళ్లే రహదారిని అడ్డగిస్తూ రాకపోకలను అడ్డగిస్తున్న వ్యక్తులను వెంటనే బైండోవర్ చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ వీరవసంతరావును ఆదేశించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవ జ్ఞులైన స్త్రీ/పు॥ లచే కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు.☎9297309612, 9347807270

EDUCATION

■ 100% పాస్ గ్యారంటీ ఎటువంటి విద్యార్హత ఉన్నా లేకున్నా/డైరెక్టుగా వన్ సిట్టింగ్‌తో SSC, ఇంటర్, డిగ్రీ, PG, PHD, RMP, D.ఫార్మా, పాలిటెక్నిక్, జూన్ ఎగ్జామ్స్ లాస్ట్ డేట్ 8-02-23, గుంటూరు. సంప్ర॥ 8142110230

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt☎8008145999

COACHING

■ ఏపీపీఎస్సీ గ్రూప్-1,2,4, ఎస్సై, కానిస్టేబుల్, పంచాయతీ సెక్రటరీ వంటి పోటీ పరీక్షలకు ఇంటెన్సివ్ కోచింగ్ ఇవ్వబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. 9440181403

■ లాంగ్ & షార్ట్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET 2023, ఇంటర్ (రెగ్యులర్/సప్లిమెంటరీ) ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/8, అరండల్‌పేట, గుంటూరు. 73865 51911

SPOKEN ENGLISH

■ కేవలం 30రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. కంప్యూటర్ బేసిక్స్ కూడా పూర్తిగా నేర్పబడును. హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. 9440181403

REAL ESTATE

■ గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వ్యవసాయ భూములు, ఫాం ల్యాండ్స్ స్థలాలు, ఫ్లాట్స్ అమ్ముటకు, కొనుటకు. SS రియల్ ఎస్టేట్స్☎9889048752

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, తాడికొండ రోడ్డు వెనిగండ్ల, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్ 1,2,3 పెదపలకలూరు, నల్లపాడు జనచైతన్య అభినందన, మధురానగర్, వెంచర్లో ప్లాట్ రిజి॥ ఫ్లాట్స్ అ/కొ సంప్ర॥ రవికుమార్ 9849522257

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్పతరువు, లామ్, చలపతి సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ. 9482770789

■ గుంటూరు, గోరంట్ల, లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు, అపార్ట్‌మెంట్లు, జనచైతన్య GPR, ఉడా అప్రూవల్ ప్లాట్లు మీ ప్లాట్లు తెలియక పోయిన అ/కొ సంప్ర॥9441065439

■ గుంటూరులో గోరంట్ల చుట్టుప్రక్కల ఇన్నర్‌రింగ్ రోడ్ బాప్టిస్ట్ స్కూలు చుట్టుప్రక్కల జనచైతన్య & ఇతర వెంచర్‌లలో ప్లాట్లు స్థలములు అమ్మదలచిన /కొనదలచిన సంప్ర: కె. విజయ. 9169446789

■ గుంటూరు పరిసర ప్రాంతాలలో రోడ్డు పోటు ఉన్న ప్లాట్లు కొనబడును. మార్టిగేజ్‌లోన్స్,హౌస్ లోన్స్, హౌస్ ఫ్లాట్స్ ఇప్పించబడును. హౌస్ కన్‌స్ట్రక్షన్ కూడా చేయబడును☎9848275714

■ హైదరాబాద్ & గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు, స్థలములు, పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ సంప్ర॥ 6281494079

■ 1 సెంటు 30 వేలు 1చ॥గ 610రూ, 25సెంట్లు భూమిలో 100 ఎర్రచందనం మొక్కలతో కేవలం 7.50 & 8.50లక్షలు పట్టాదారు పాసు పుస్తకం కలదు. 10సం॥లకు సుమారు కోటి రూపాయలు పైనే ఆదాయం. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9908188888

■ లోకేష్‌నగర్ 4/3 సాయి వెంకటేశ్వర టవర్స్ నందు లగ్జరీ సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ 808Sft సౌత్ ఫేస్ & దేవాపురం 4వలైను గాంధీ బొమ్మ దగ్గర 96గజాలు (18×48) తూర్పు ఫేస్ ఖాళీ స్థలం అమ్మబడును.9849808898

■ గుంటూరు-చిలకలూరిపేట హైవే దగ్గరగా చిన కొండ్రుపాడు గ్రామం దగ్గర 114గజాల ప్లాటు కేవలం రూ.5,13,000/- మాత్రమే. వాయిదాల పద్ధతి కలదు. 9848724580, 7278545329

FLAT FOR SALE

■ రెడీ టు అక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్‌కి దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ 2BHK West Face 1140Sft @ 35 Lakhs Anjali Classics, 1st Lane, Rathagiri Nagar, Palakaluru Road, Guntur. Cont: 8095393575, 9849662231

■ లక్ష్మీనివాసం 2 B/R ఫ్లాట్ 725 Sft, 22 లక్షలు, 825 Sft 26 లక్షలకే అమ్మకానికి కలదు.లిఫ్ట్,జనరేటర్,లాల్‌పురం రోడ్, KVP కాలనీ వెనుక, గుంటూరు☎9948327233

HOUSE FOR SALE

■ గుంటూరు సంగడిగుంట బాపూజీరోడ్‌లో న్యూ కన్‌స్ట్రక్షన్ 3వఫ్లోర్, 3BHK, 1500 Sft ఈస్ట్ ఫేస్, లిఫ్ట్, 2వీలర్ రెడీటు అక్యుపై, ఫుల్ ఫినిష్, ఫేర్ 40వ॥గ॥,55ల॥లోన్ కలదు☎9392771283

■ గుంటూరుసిటీలోని సంతోష్ నగర్, NGO కాలనీ, 2వలైనులో 2 అంతస్తులు ఇల్లు 57 గజాలలో తూర్పు, ఉత్తరం ఫేసింగ్‌తో అమ్మకానికి కలదు. సంప్ర॥☎9966819268

■ గుంటూరు లాలాపేట పెద్ద మసీదు వద్ద 110 చగ॥ వడమర ఫేసింగ్ ఇల్లు, 60చగ॥ ఉత్తరం ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥☎9182513352

■ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యాక్సిగ్లోబల్ స్కూల్‌కి దగ్గరలో 144చ॥గ॥ ఇండిపెండెంట్ హౌస్ అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలదు. 9988889034, 7396704509

■ బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 176 చ.గజాల్లో 16 గదులు 4 పోర్షన్లు గల 25,000/& అద్దెలు వచ్చు 2 అంతస్తుల తూర్పు ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94924 33953

■ బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 100 చ.గజాల్లో క్రింద 4 గదులు, 1వ ఫ్లోర్‌లో పెద్ద గదిగల ఉత్తరం ఫేస్ బిల్డింగ్ అమ్మకము. ✆ 94924 33953

OLD BUILDING

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ చిలకలూరిపేట నరసరావుపేట హైవేలో కావూరు లింగంగుంట్ల నందు మెగా DTCP అప్రూవల్ వెంచర్‌లో 500చ.గ.(ఒకే ఒక్క ఆఖరి ప్లాట్) అతి తక్కువ ధరలో కలదు. 9988889034

■ గుంటూరు నుండి 4కి.మీ. నారాకోడూరు వెళ్ళే హైవే రోడ్ ప్రక్కన ఇంటి నిర్మాణానికి అనువైన వెంచర్, 33అ. తారు రోడ్డు, చ.గజం రూ.8500/- మాత్రమే స్పాట్ రి. 8317528192

■ నరసరావుపేటకి 6కి.మీ దూరంలో, సాయి గార్డెన్స్ నందు తూర్పు ఫేసింగ్, 150 చ॥గ॥ల ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9985933630

■ చీరాల వేటపాలెంలో అనుమల్లిపేట రైతు భరోసా కేంద్రం ఎదురుగా ప్లాట్ నెం 2, 5సెంట్లు ఖాళీ స్థలము రోడ్డు పేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8977922688, 9849850156

VILLAS FOR SALE

■ గుంటూరు సిటీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఇన్నర్ స్క్వేర్ రెస్టారెంట్‌కి దగ్గర 150 చ॥గ॥ల లో లగ్జరీ డూప్లెక్స్ విల్లాస్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9393789444

RENT

■ గుంటూరు సిటీలోని ATఅగ్రహారం 1/1 లైన్ కార్నర్ వార్ వెస్ట్ ఫేసింగ్ 3ఫ్లోర్, ట్రిపులెక్స్ హౌస్,(4BHK,1752 Sq.Feet, 90 S.q. Yards నెలకు 16000 అద్దె వచ్చును☎9908816440

■ For Rent Pattabipuram, 3rd Cross Left Side, 3 BHK Plot 201 Incl Car Parking, Relax, Cont : 9436388058.

TO-LET

■ 2BHK (East Facing) Flat No.101, Kalyan Anjaneya Residency, 2/1, Brodipet, Guntur. Cell: 9866320410

■ పలకలూరురోడ్, మయూరి నందన్‌లో 1st ఫ్లోర్, 3bhk, N-E/F, ఫుల్ వుడ్ వర్క్, అన్ని వసతులతో అద్దెకు కలదు. 9354289136

TO-LET COMMERCIAL

■ గుంటూరు శ్యామలనగర్ 1వలైను నందు 75 సెంట్లు ఖళీన గోడౌన్ అద్దెకు కలదు. షోరూమ్స్,ఏవిధమైన గోడౌన్స్‌కు అనుకూలం కావలసినవారు సంప్ర॥ ☎9490820214

■ గుంటూరు బ్రాడీపేట, 4/7 SOCH షాపుపైన 1వ ఫ్లోర్ లో 1285Sft, మున్సిపల్ వాటర్ & సెల్లార్‌తో అద్దెకు కలదు. మరియు చిన్న షాపులో కూడా అద్దెకు కలవు. సంప్ర॥ 9177970111

■ గుంటూరులో కిరాణా, ఫ్యాన్సీ & మెడికల్ పెట్టదలచిన వారికి శుభవార్త. షాపు అద్దె 3500లు, Digital తూకం మిషన్-3000(Sale), ఫర్నిచర్ కలదు.వెంటనే చేరిన వారికి 200లురాయితీ☎9703653423

SERVICES

ASTROLOGY

■ ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23, ఫోన్: 99666 69659, www.icasindia.org

BUSINESS OFFER

■ ఒక సరైయిన రోజువారి ఆదాయ అవకాశం. కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఒక మంచి ప్రయత్నం ఇప్పుడే ప్రారంభించండి. Dont Miss. సంప్ర॥ 7793987888

■ విజయ్ బోర్‌వెల్స్ : 4-1/2, 6-1/2, 7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా, LVR క్లబ్‌ప్రక్కన,గుంటూరు.9866222717, 9848183887

■ LARGE SCALE FDI FUNDS Hits from 8CR & Above @ 4% P.A Against Property, Industries, Business, Shares, Mega Projects, Real Estates, Educational Groups pH 9733522923

FOR SALE

■ వాటర్ ప్లాంట్ (1000 లీ॥) కూలింగ్ యూనిట్ (4-T) విడివిడిగా కూడా తక్కువ ధరలో అమ్మబడును. సంప్ర॥ ☎9889048752

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్,ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

MARRAIGE SERVICES

■ మేరీ రోజ్ మ్యారేజ్‌బ్యూరో వారి ద్వారా అన్ని కులాల వారికి వివాహ సంబంధములు చూడబడును. కావలసినవారు ఫొటో బయోడేటా వాట్సాప్ నెంబర్‌కు పంపండి. 9110883788, 9966006580

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ: 5 సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లావణ్య పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

TOURS & TRAVELS

■ 20రోజులు గంగా నది పుష్కర స్నానములు కాశీ, అలహాబాదు, అయోధ్య, గయ, హరిద్వార్, ఋషికేష్, వివాహాది శుభకార్యములకు బస్సులు సప్లై చేయబడును మోడరన్ ట్రావెల్స్, గుంటూరు☎9290028188

WANTED

■ గుంటూరు సిటి రియల్‌ఎస్టేట్ ఆఫీసులో కంప్యూటర్ నాలెడ్జి గల M/F టెలికాలర్స్, (అర్హత: ఇంటర్ / డిగ్రీ / PG) & ఆఫీసు నందు 20-25 సం॥ యువకులు కావలెను. 9849098989

■ గుంటూరులోని హాస్పిటల్ నందు నర్సింగ్ స్టాఫ్ M/F (వసతి కలదు) ఆయాలు, PROలు, వార్డ్ బాయ్స్ కావలెను, సంప్ర॥ 8392182213

■ గుంటూరు బృందావనగార్డెన్స్ నందు గల ప్రముఖ లేడీస్ బ్యూటీ క్లినిక్ నందు పనిచేయుటకు లేడీ అసిస్టెంట్స్ కావలెను. సంప్ర॥ 7989605955

■ షాపులో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం॥ 12,000/- అర్హత: 10th పాస్, వయస్సు 28సం॥ ॥ పై వారు సంప్ర॥ చిన్నారిలోకం షోరూమ్, గుంటూరు. 8888625816, 7893469484

■ లోన్స్, బదాలోన్స్, బొతిలో నడుపుటకు అనుభవం గల డ్రైవర్స్ కావలెను. లాంగ్ ట్రిప్స్ కూడా వెళ్లవలెను. మంచి జీతం + బేటాలు కలవు. 9010541312, 8977157791

■ గుంటూరు బస్టాండ్ ఎదురుగా అమ్మ ప్రాణ ధానం గ్యాస్ట్రో & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ, MBA, Pharma-D, B.Sc Nutrition చదివిన వారు యువకులు, ఫార్మసిస్టులు, ANM, GNM నర్సులు,కాంపౌండర్స్‌కావలెను.8573398265

■ అకౌంట్స్ అసిస్టెంట్ కావలెను. బికాం, 5సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, ఆసక్తి (GST రిటన్స్ తెలిసిన వారికి ప్రాధాన్యత) గల వారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ Wanted Nursing Staff, Lab Technician, Pharmacist, Aayaa Fresher apply. Free accomidation in Hospital, Piduguralla. Ph: 7740877108

■ Wanted NUR, LKG, UKG Mother Teahcers, Sumedha high School, nggo's Colony, Guntur-4, 9440884154

■ గుంటూరు సిటీలోని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు తెలుగు మాట్లాడటం తెలిసిన టెలికాలర్స్ M/F కావలెను. అ:10th+,జీతం or కమీషన్, వర్క్ ఫ్రమ్ హోమ్☎9515514512

■ బేబీకేర్ (పసి పిల్ల వాడు) కొరకు లేడీస్ 18-30 సం॥ వయస్సు వారు గుంటూరు, అరండల్‌పేట నందు కావలెను. సంప్ర॥☎9490845700

■ తెనాలి నందు కృష్ణ & పాల్టీ బిజినెస్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కలెక్షన్ బాయ్స్, Tally తెలిసిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను☎9052290512

■ వాక్ ఇన్ ఇంటర్వ్యూ & సప్లైర్స్ లైన్, వెల్ నెస్ & హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్, ప్రమోటర్స్ సబ్‌డీలర్ కావలెను. సంపాదన 15000-35000 బయోడేటా వాట్సప్☎ 6309367050, 7995596799

■ గుంటూరు అలోనగర్‌లోని పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. మంచిజీతం. Day డ్యూటీ. సంప్ర॥ ☎7799689889, 8074546302

■ గుంటూరు సిటీలోని AIRTEL ఆఫీసు నందు వర్క్ చేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. సంప్ర ☎9808222223

■ Wanted Sales Executives for Bajaj Finance Ltd. Qul:Inter & above salary: 10000+Incentives up to 20000.2 wheeler must only for mens.Guntur ☎9700282626

■ Wanted Lab Technicians and sample collection boys to work in micro lab, Guntur. Sal : 12000 on wards ☎9441356804, 6309377807

■ గుంటూరు అరండల్‌పేట 14వలైనులోని ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు కెప్టెన్స్, వెయిటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + భోజన వసతి. సంప్ర॥ 97034 44414

■ గుంటూరు గోరంట్ల మెయిన్ రోడ్డులోని ఇంటర్‌నెట్ & జిరాక్స్ షాపు నందు పని చేయుటకు అనుభవం గల M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం. 9581111876

■ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ వారికి టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి కలిగిన యువతీ/యువకులు కావలెను. మంచి కమిషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9618889848

■ Need Recovery Executives and Telecallers Age-21+ Guntur Local Candidates only Freshers only. Salary: 9000 & 12,000. Cell: 9959907895

■ గుంటూరు అమరావతి రోడ్డులో డాక్టర్స్ ఫ్యామిలీకి ఇంటిపని మరియు బేబిని ఓపికగా చూసుకొనుటకు పనిమనిషి కావలెను. మంచి జీతం సంప్ర॥ 9808984515, 7981888172

■ నరసరావుపేటలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్ నందు పనిచేయుటకు కంప్యూటర్ టైపు నందు అనుభవం గల యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. అ.ఇంటర్, డిగ్రీ☎9052244466

■ Gnt చౌడవరంలో, బోయపాలెంలో స్పిన్నింగ్ మిల్స్‌లో, కాలేజీలో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥ గార్డ్స్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం. 9848091341, 9848178356

■ లక్ష్మీపురం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ గరల్స్ కావలెను. అర్హత: 10th పాస్, జీతం॥ 10,000/- మొదలు. 9505877888, 9989645457

■ గుంటూరు, చిలకలూరిపేటలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. శాలరీ: 15,000 నుండి 30,000/-. 6305481560, 7013873164

■ ప్రముఖ కంపెనీ నందు నరసరావుపేటలో పనిచేయుటకు M/F కావలెను. అర్హత: 7th-డిగ్రీ (పాస్ / ఫెయిల్) వయస్సు: 30సం॥లోపు, జీతం: 10-30 వేలు. 8977771666, 7780618752

■ గుంటూరులోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు ఆఫీస్ బాయ్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం కలదు. సంప్ర॥☎7330614444

■ Teja Media is looking for female office assistants and anchor's graduate communication skills and computer knowledge is must☎7382472349, tejamedia.hr@gmail.com

■ విజయవాడ గుంటూరులోని శ్రీమంతుల ఇండ్లలో పేషంట్స్‌ను చూసుకొనుటకు ఆడ, మగ స్టాఫ్ కావలెను. జీ: 15,000/- 25,000/- ఫ్రీ ఫుడ్ + రూమ్, సం॥ 6309095202, 9392442511

■ Intel High School, Perecharla Wanted Natural Science teachers to teach 8th & 9th Classes part time. Salary Rs. 4k-5k per hour. 9908098073

■ రేణుకా హస్పిటల్ Opp: TVS షోరూమ్ అమరావతి రోడ్డు, నాయుడుపేట, 2వ లైను లో పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సింగ్‌స్టాఫ్ కావలెను. సంప్ర: 9701490546

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

■ డ్రైవర్ మరియు అసిస్టెంట్ కావలెను. వ:25-40 సం॥, అ: 10th, సంప్ర॥ ☎8247261952

■ గుంటూరు లోకల్ నందు పనిచేయుటకు 2 సం॥ అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ:18000, PF, ESI కలదు ☎9100097782

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత: 6-ఇంటర్, శాలరీ: 8000-12,000, టైం: 9.30-5.30. సంప్ర॥ 8886913051

■ గుంటూరు మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు ఫిమేల్ టెలికాలర్స్ (With Data Entry) కావలెను. అర్హత: ఇంటర్ నుండి పీ.జీ. వయస్సు 25 నుండి 40 సం॥ అనుభవం 3సం॥లు ఖచ్చి ఉండాలి జీతం: రూ.12,000+ఇన్సెంటివ్స్. సం॥ సెల్: 9393783666, 9640633359

■ గుంటూరు & తెనాలి నందు గల ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ & MLT బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. 9182179959, 8885999177

■ Joy & Shine Wellness center నందు వర్క్ చేయుటకు P/T, F/T కో-ఆర్డినేటర్స్ కావలెను. Age: 18+, Sal : 6000-15000☎8958651412

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

■ మార్టూరు శ్రీ శారదానికేతన్ పబ్లిక్ స్కూల్ నందు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ 1 అడ్మినిస్ట్రేటివ్ (HR)1 వంట మనిషి 1, వంట అసిస్టెంట్-1 వెంటనే కావలెను ✆ 91004 63624, 85001 44199

■ అభ్యర్థులు కావలెను. ప్రముఖ కంపెనీ ఆర్గానిక్ ఎరువులు, పురుగు మందులు మార్కెటింగ్ చేయుటకు ఏరియా సేల్స్ మేనేజర్, సేల్స్ ఆఫీసర్స్ కావలయును. మిర్చి పంటల మీద అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. Shiva Organics, Andhra Pradesh ✆ : 99123 55588

■ గుంటూరు పట్టణ వివాహిత మహిళలకు రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లేడీస్ బ్రాంచ్‌లో ఉద్యోగ అవకాశం. ఖాళీలు 12, Q: డిగ్రీ, A: 28-35 సం॥, సంప్ర॥ ✆ 86390 88896, 93483 66887

■ గుంటూరు, నరసరావుపేట, యలమంద ఊళ్ళో కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ: 8, 12గం., జీ: 10,000, 10,500/-ESI, PF, రూం సౌ. ✆ 7388888787

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్స్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్‌తో సంప్రదించండి. 90630 89233.

■ ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు టిఫిన్ మాస్టర్స్, టీమాస్టర్స్, అసిస్టెంట్స్, క్యాషియర్స్, వెయిటర్స్ (M/F) కావలెను. రూమ్+ భోజనం వసతి కలదు. ✆ 90008 43633

■ SBCO కంపెనీలో గుంటూర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు॥ 50 మంది కావలెను. అర్హత: 10th, Inter, Degree, Diploma - P/F శిక్షణ కాలంలో 9000, తరువాత 20000 వరకు సంపాదించుకోవచ్చు ఐటుర్న ఉ రోజు, వేస్. 9010408209.

■ NRI తల్లిదండ్రులకు, వృద్ధులకు వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ చీరాలలోని టిప్‌టాప్ డ్రైక్లీనర్స్ నందు పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. 20-40 వయస్సు జీతం 10వేలు Qly:8th ✆ 96084 63558. (చీరాల పరిసరవారికి ప్రాధాన్యత)

■ Wanted Receptionists, Accountants (B.Com), Clerks & Supervisors. Qlf: Any Degree, Fluency in English & Telugu, Computer Skills. Contact: Sri Mathrudevi Viswa shanthi Ashram, Penchalakona, Rapuru (M), SPSR Nellore Dist. Ph: 97051 86006. Email Resume to: smvatrust12@gmail.com

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ మీ ఇంటి వద్దనే ఉంటూ, చేతి వ్రాత ద్వారా ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ రాయుటకు స్త్రీ / పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్: 72074 45296

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన మేల్ & ఫిమేల్ అర్జెంట్‌గా కావలెను. జీతం : 40,000 K + TA+DA+కమిషన్. ✆ : 80969 96944

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్. 9888888883.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఎజెంట్ కమీషన్ 3K. ఫోన్. 7569955551, 9848571888.

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 8391098831, 9246585901.

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 28000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. ఫోన్ : 9966588882, 9963489681.

■ RC డ్రైఫ్రూట్స్ & స్పైసెస్ షాప్ నందు లేడీస్ స్టాఫ్ కావలెను, అర్హత 10th, బృంద నగర్ మెయిన్ రోడ్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. ఫోన్ : 9885563066, 8505280446.

■ అంజనీ బ్యూటీ పార్లర్ నందు అనుభవం కలిగిన లేడీ బ్యూటీషియన్ కావలెను బృందావన్ గార్డెన్స్, కందుల రోడ్ గుంటూరు ఫోన్: 9885563066, 8374073066

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించబడే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వవలసినదిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి

భట్టిప్రోలు: అధికారులు సమన్వయంతో పనిచేసి జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అర్జునరావు అన్నారు. భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో శనివారం జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలపై ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అర్జునరావు మాట్లాడుతూ ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులకు డ్వాక్రా తరఫున రూ. 35 వేలు అందించేలా మండల సమాఖ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. బాపట్ల జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ప్రసాద్ మాట్లాడుతూ హౌసింగ్ లే-అవుట్లలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఉగాది పర్వదినం నాటికి గృహప్రవేశాలకు సిద్ధం కావాలని ఆదేశించారు. ఈఓపీఆర్డీ సీహెచ్ శేఖర్, మండల సమాఖ్య ఏపీఎం కొండూరు శోభన్, ఎంఐసీ రావూరి సౌమ్య, డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

పుర పరిపాలనా శాఖ- పిడుగురాళ్ళ పురపాలక సంఘం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ. 31.04 లక్షల విలువ గల 8 నెం.ల పనులకు టెండరు ఐ.డి.నెంబర్లు 592199, 592204, 592206, 592213, 592222, 592229, 592235, 592244, తేది.05-02-2023న "మునిసిపల్ జనరల్ ఫండ్స్, గడప గడపకు మన ప్రభుత్వం" గ్రాంట్ క్రింద టెండర్లు ఆహ్వానించడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నందు చూడగలరు. టెండరు దాఖలు చేయుటకు చివరి తేది. 13-02-2023. సం/- కమీషనరు, పిడుగురాళ్ళ పురపాలక సంఘం

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు
H.No. 7-1004 A & B, 2వ అంతస్థు, హరిహర నగర్, 2వ లైను, మంగమూరు రోడ్డు, ఒంగోలు - 523 002

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వ ప్రకటన నెం. S.O. 1533 తేది:14-09-2006 మరియు దాని సవరణను అనుసరించి M/s. గిరిరాజ్ గ్రానైట్స్, సర్వే నెం.230-B (P) & 232, బల్లికురవ (గ్రామం), బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా నందు 0.615 హెక్టార్లలో తలపెట్టిన కలర్ గ్రానైట్ మైనింగ్ కార్యకలాపాల ప్రతిపాదన కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీచేయబడినది. సదరు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు ప్రాజెక్టు ప్రతిపాదించిన వారిచే దిగువన ఇవ్వబడిన విధముగా ఉన్నవి.

1.	కంపెనీ పేరు, చిరునామా	M/s. గిరిరాజ్ గ్రానైట్స్ ఫ్లాట్ నెం.405, పద్మ టవర్స్, సౌత్ బైపాస్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం.94906 90000
2.	ప్రతిపాదిత స్థాపన ప్రదేశము	సర్వే నెం.230-B (P) & 232, బల్లికురవ (గ్రామం & మండలం), బాపట్ల జిల్లా భూమి విస్తీర్ణం: 0.615 హెక్టార్లు
3.	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి చిరునామా మరియు ఫోన్ నెం.	శ్రీ R. లక్ష్మీ నారాయణ, పార్టనర్ ఫ్లాట్ నెం.405, పద్మ టవర్స్, సౌత్ బైపాస్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం.94906 90000
4.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.40 లక్షలు
5.	కార్యకలాపాల రంగం స్వభావం మరియు సామర్థ్యం	కలర్ గ్రానైట్ మైనింగ్ సాలీనా 2,279 క్యూబిక్ మీటర్లు ఓపెన్ కాస్ట్ విధానం ద్వారా
6.	ప్రజాభిప్రాయ సేకరణ తేది సమయం మరియు ప్రదేశం	తేది : 07-03-2023 సమయం: మధ్యాహ్నం గం॥ 12-30 ని॥లకు ప్రదేశం : ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలం వద్ద, సర్వే నెం.230-B (P) & 232, బల్లికురవ (గ్రామం & మండలం), బాపట్ల జిల్లా.
7.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు, సదరు ప్రాజెక్టు డ్రాఫ్ట్ EIA రిపోర్టు మరియు దాని యొక్క ఎగ్జిక్యూటివ్ సమ్మరి (తెలుగు & ఇంగ్లీషు) ప్రజలకు అందుబాటులో ఈ క్రింది కార్యాలయాల్లో ఉంచడమైనది. ఎ. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, బాపట్ల జిల్లా. బి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ప్రకాశం జిల్లా. సి. రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, చీరాల, బాపట్ల జిల్లా. డి. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, బాపట్ల జిల్లా. ఇ. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. ఎఫ్. జోనల్‌ఆఫీస్-విజయవాడ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. జి. ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO) MoEF&CC, విజయవాడ. హెచ్. ప్రాంతీయ కార్యాలయం-ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఒంగోలు. ఐ. తహసిల్దారు వారి కార్యాలయం, బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా. జె. గ్రామ సచివాలయం, బల్లికురవ (గ్రామం), బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా.	

ప్రజల సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏవైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజుల లోగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు, నిర్వాసితులు, పర్యావరణ బృందాలు & చేపట్టబోయే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రభావితం చెందే ప్రజానీకం మరియు ఇతరులతో సహా తమ సలహాలను / అభ్యంతరాలను / వ్యాఖ్యలను roogl-ee1@appcb.gov.in కు e-మెయిల్ ద్వారా లేదా వ్రాతపూర్వకముగా ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి పంపవచ్చును మరియు పైన తెలుపబడిన తేదీ, సమయం మరియు ప్రదేశమున కోవిడ్ నిబంధనలు పాటిస్తూ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవలసినదిగా కోరడమైనది.

సం/-
పర్యావరణ ఇంజనీరు,
ఆం.ప్ర. కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ప్రదేశం : ఒంగోలు
తేది : 04-02-2023

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు
H.No. 7-1004 A & B, 2వ అంతస్థు, హరిహర నగర్, 2వ లైను, మంగమూరు రోడ్డు, ఒంగోలు - 523 002

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వ ప్రకటన నెం. S.O. 1533 తేది:14-09-2006 మరియు దాని సవరణను అనుసరించి M/s. సురక్ష గ్రానైట్స్, సర్వే నెం.103/P (USH), కొణిదెన (గ్రామం), బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా నందు 3.032 హెక్టార్లలో తలపెట్టిన కలర్ గ్రానైట్ మైనింగ్ కార్యకలాపాల ప్రతిపాదన కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీచేయబడినది. సదరు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు ప్రాజెక్టు ప్రతిపాదించిన వారిచే దిగువన ఇవ్వబడిన విధముగా ఉన్నవి.

1.	కంపెనీ పేరు, చిరునామా	M/s. సురక్ష గ్రానైట్స్ D.No. 9-157, పెనమలూరు (గ్రామం & మండలం), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెం.9493632159
2.	ప్రతిపాదిత స్థాపన ప్రదేశము	సర్వే నెం. 103/P (USH), కొణిదెన గ్రామం, బల్లికురవ & మండలం, బాపట్ల జిల్లా భూమి విస్తీర్ణం: 3.032 హెక్టార్లు
3.	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి చిరునామా మరియు ఫోన్ నెం.	శ్రీ V. బెనిన్ బాబు, మేనేజర్ D.No. 9-157, పెనమలూరు (గ్రామం & మండలం), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెం.9493632159
4.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.62 లక్షలు
5.	కార్యకలాపాల రంగం స్వభావం మరియు సామర్థ్యం	కలర్ గ్రానైట్ మైనింగ్ యొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని సాలీనా 2,689 క్యూబిక్ మీటర్ల నుండి 39,976 క్యూబిక్ మీటర్లకు పెంచుట
6.	ప్రజాభిప్రాయ సేకరణ తేది సమయం మరియు ప్రదేశం	తేది : 07-03-2023 సమయం: ఉదయం గం॥ 10-30 ని॥లకు ప్రదేశం : ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలం వద్ద, సర్వే నెం. 103/P (USH), కొణిదెన (గ్రామం), బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా.
7.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు, సదరు ప్రాజెక్టు డ్రాఫ్ట్ EIA రిపోర్టు మరియు దాని యొక్క ఎగ్జిక్యూటివ్ సమ్మరి (తెలుగు & ఇంగ్లీషు) ప్రజలకు అందుబాటులో ఈ క్రింది కార్యాలయాల్లో ఉంచడమైనది. ఎ. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, బాపట్ల జిల్లా. బి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ప్రకాశం జిల్లా. సి. రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, చీరాల, బాపట్ల జిల్లా. డి. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, బాపట్ల జిల్లా. ఇ. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. ఎఫ్. జోనల్‌ఆఫీస్-విజయవాడ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. జి. ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO) MoEF&CC, విజయవాడ. హెచ్. ప్రాంతీయ కార్యాలయం-ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఒంగోలు. ఐ. తహసిల్దారు వారి కార్యాలయం, బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా. జె. గ్రామ సచివాలయం, కొణిదెన (గ్రామం), బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా.	

ప్రజల సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏవైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజుల లోగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు, నిర్వాసితులు, పర్యావరణ బృందాలు & చేపట్టబోయే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రభావితం చెందే ప్రజానీకం మరియు ఇతరులతో సహా తమ సలహాలను / అభ్యంతరాలను / వ్యాఖ్యలను roogl-ee1@appcb.gov.in కు e-మెయిల్ ద్వారా లేదా వ్రాతపూర్వకముగా ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి పంపవచ్చును మరియు పైన తెలుపబడిన తేదీ, సమయం మరియు ప్రదేశమున కోవిడ్ నిబంధనలు పాటిస్తూ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవలసినదిగా కోరడమైనది.

సం/-
పర్యావరణ ఇంజనీరు,
ఆం.ప్ర. కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ప్రదేశం : ఒంగోలు
తేది : 04-02-2023